TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 35 | శనివారం 27-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## యోగిని పాతిపెడతాం..

### రెచ్చిపోయిన మౌలానా

బీడ్: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పై ముస్లిం మత నేత ఒకరు రెచ్చిపోయారు. యోగిని పాతిపెడతామంటూ బహిరంగ హెచ్చరిక చేశారు. మహారాష్ట్రలోని బీడ్‌లో జరిగిన 'ఐ లవ్ మహమ్మద్' ప్రోగ్రాంలో మౌలానా ఒకరు ఈ వ్యాఖ్యలు చేసినట్టు వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. యోగి ఆదిత్యనాథ్‌ను తన ప్రసంగంలో మౌలానా దూషిస్తూ, మాజల్‌గావ్‌లోని ముస్తఫా మసీదుకు యూపీ సీఎం రావాలని సవాలు చేశారు. ఆయన గనుక వస్తే అక్కడే పాతిపెడతారని హెచ్చరించారు. యోగిని బెదిరిస్తూ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అష్ఫాక్ నిసార్ షేక్‌గా గుర్తించారు. చాలా రోజుల క్రితమే ఆయన ఈ హెచ్చరికలు చేసినప్పటికీ ఇటీవలే ఆ వీడియో విడుదలైంది. యోగిని మౌలానా బెదిరించడంపై ప్రస్తుతం పోలీసులు విచారణ జరుపుతున్నారు. మౌలానాపై కఠిన చర్యలు తీసుకోవాలనే ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ప్రస్తుతం వీడియో విశ్వసనీయతను పరిశీలిస్తున్నారు.

## సోనమ్ వాంగ్‌చుక్ అరెస్ట్

**లద్దాఖ్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్‌లో హింసకు ఆయనే కారణమని, యువతను రెచ్చగొట్టే ప్రకటనలు చేశారని కేంద్ర హోం శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే కారణంతో తనను అరెస్టు చేస్తే సంతోషమని వాంగ్‌చుక్ గురువారం ప్రకటించారు. ఈ క్రమంలో మర్నాడే అంటే శుక్రవారమే పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడం గమనార్హం. డీజీపీ ఎస్డీ సింగ్ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకుంది. కఠినమైన జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద ఆయన్ను అరెస్టు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ చట్టం కింద అరెస్టు చేస్తే బెయిలు రావడం కష్టం. అరెస్టు అనంతరం ఆయనను రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలుకు తరలించారు. వాంగ్‌చుక్ అరెస్టును జమ్మూకశ్మీరు సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. వాంగ్‌చుక్ అరెస్టు అన్యాయమని కాంగ్రెస్ పేర్కొంది. ఆయన్ను అరెస్టు చేసి తప్పు చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ అన్నారు. వాంగ్‌చుక్ అరెస్టును ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆప్ అధినేత కేజ్రీవాల్ అభివర్ణించారు.

## తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా శివధర్ రెడ్డిని నియమించింది. రాష్ట్ర పోలీసు విభాగంలో పలు కీలక హోదాల్లో సేవలందించిన ఆయనను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ బాధ్యతలకు నియమించారు. ఇప్పటి వరకు డీజీపీగా పనిచేసిన అధికారిని తప్పించి, శివధర్ రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నియామకంతో రాష్ట్రంలో నూతన పోలీసు పరిపాలన విధానం అమలులోకి రానుందని అధికారులు పేర్కొన్నారు.



- 42 శాతం అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- సీట్లు, పదవుల్లో వర్తింపజేస్తున్నట్లు వెల్లడి
- ఎన్నికలకు లైన్‌క్లియర్.. సోమవారం షెడ్యూల్!
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు..
- తరువాత 2 దశల్లో గ్రామపంచాయతీలకు
- నేడు తేలనున్న స్థానాల వారీ రిజర్వేషన్లు
- ఎన్నికలకు సిద్ధమంటూ ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయనున్న పంచాయతీరాజ్ శాఖ
- సీఎస్, డీజీపీ సహా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నేడు ఎన్నికల సంఘం భేటీ



# జీవో 42 శాతం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 26:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు సంబంధించి జీవో జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో నంబర్ 09) జారీ చేశారు. దీని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు, పదవుల కేటాయింపుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. దీంతో స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం అయింది. సోమవారమే షెడ్యూలు, నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, సామాజిక, రాజకీయ సూచికల ప్రకారం రాష్ట్రంలోని బీసీల బహువిధ వెనుకబాటుతనం, రాజ్యాంగం కల్పించిన అధికారాలు, ఎంపిరికల్ డేటా, న్యాయ వ్యవస్థ ఆమోదం మేరకు రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. బీసీలకు సంక్షేమాన్ని, సాధికారతను కల్పించడం, వారి పూర్తి భాగస్వామ్యాన్ని కాంక్షించడం, సమానత్వం, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న రాజ్యాంగ దృక్పథం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పంచాయతీల సీట్లు, చైర్‌పర్సన్‌ల విషయంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందంటూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి(6) పేర్కొంటుందని పేర్కొంది. మునిసిపాలిటీలు, వాటి చైర్‌పర్సన్‌ల విషయంలో రిజర్వేషన్లు కల్పించే అధికారాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 టి(6) రాష్ట్ర ప్రభుత్వానికి దఖలు పరిచిందని వివరించింది. ఈ మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే నిర్వహించినట్లు గుర్తు చేసింది. అనంతరం ఏకసభ్య కమిషన్, డెడికేటెడ్ కమిషన్‌ల సిఫారసులు, రాజ్యాంగం కల్పించిన అధికారాల ఆధారంగా స్థానిక సంస్థల సీట్లు, పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తున్నట్లు వివరించింది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలను ఆదేశించింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేయడంతో.. ఎన్నికల నిర్వహణకు లైన్‌క్లియర్ అయింది. సోమవారం షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. అన్ని వ్యవహారాలు పూర్తయితే ఆదివారం సాయంత్రానికే షెడ్యూల్ వచ్చే అవకాశం కూడా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తరువాత రెండు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నట్టు తెలిసింది. ఎన్నికల నిర్వహణ, అందుకు అవసరమైన సిబ్బంది, సహా తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పంచాయతీరాజ్ శాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య, ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం శనివారం కీలక సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం. వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్‌ల వారీగా ఏయే సామాజికవర్గానికి ఎంత మేర రిజర్వేషన్లు రానున్నాయనే అంశంతోపాటు జనరల్ స్థానాలు, మహిళలకు రాబోయే స్థానాలకు లాటరీ ద్వారా రిజర్వేషన్లను శనివారం ఖరారు చేయనున్నారు. కాగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వ జారీ చేసిన జీవో నంబరు 9ను అన్వయించుకొని పంచాయతీరాజ్ శాఖ రెండు ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక వర్గాల వారీగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయాలంటూ ఎంపీపీ, జిల్లా పరిషత్‌ల కోసం జీవో నంబరు 41, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల కోసం జీవో నంబరు 42ను విడుదల చేసింది. ఆయా జీవోలను ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లకు పంపింది. ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న సూచనల ప్రకారం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్ల వ్యవహారం తేలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతూ.. ఎన్నికల నిర్వహణ కు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ.. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను కలిపి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంచాయతీరాజ్ శాఖ శనివారం లేఖ రాయనున్నట్టు తెలిసింది.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత..



**తొవ్వ.ప్రతినిధి. సెప్టెంబర్ 26**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో.. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యతనిస్తూ వారిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు, గౌరవాన్నిస్తూ జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## గ్రూపు రాజకీయాలకు తావులేదు

- జిల్లాల్లో సమర్థ నాయకత్వాన్ని తయారు చేయాలి.. జూబ్లీహిల్స్‌లో గెలుపు గుర్రానికే టికెట్ ఇవ్వాలి
- మహేశ్‌గౌడ్‌కు ఖర్గే దిశానిర్దేశం
- పనిచేసే వాళ్లకే డీసీసీ అధ్యక్ష పదవులు
- ఒక్కో అధ్యక్షుడి కోసం ఆరుగురి పేర్లు8వచ్చే నెలాఖరులోపు నియామకాలు: మహేశ్
- పీసీసీ చీఫ్ వెంట బొంతు రామ్మోహన్?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కాంగ్రెసలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని, అలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ తలొగ్గవద్దని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ఢిల్లీలో ఖర్గేతో మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, డీసీసీ అధ్యక్షుల నియామకం, జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, బీసీ రిజర్వేషన్ బిల్లు సహా ఇతర అంశాలపై చర్చించినట్టు తెలిసింది. ఖర్గేను కలిసిన తర్వాత మహేశ్‌గౌడ్ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఖర్గేకు వివరించినట్లు చెప్పారు. జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిందిగా ఖర్గే సూచించారని, క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలంటూ నిర్దేశించారని తెలిపారు. సంస్థాగత పునర్నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని, ఏ గ్రూపు ఒత్తిడికీ లొంగకుండా పనిచేయాలని చెప్పారన్నారు. అక్టోబరు 4 నుంచి ఏఐసీసీ పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటిస్తారని, 14వ తేదీ నాటికి ఒక్కో డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆరుగురి పేర్లను అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. అక్టోబరు నెలాఖరు కల్లా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తవుతుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఖర్గేతో



మహేశ్‌కుమార్ గౌడ్ చర్చించినట్టు తెలిసింది. ఇప్పటికే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లతో కూడిన కమిటీని నియమించామని, ఆ కమిటీ స్థానిక పరిస్థితులు, అభ్యర్థులపై సానుకూలత తదితర అంశాలపై అధ్యయనం చేస్తోందని ఖర్గేకు చెప్పినట్టు సమాచారం. కాగా, కంటోన్మెంట్ తరహాలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ గెలిచి తీరాలని ఖర్గే అన్నట్లు, గెలుపు గుర్రానికే టికెట్ ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది. అయితే.. అక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సైతం మహేశ్‌గౌడ్ వెంట మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లినట్టు సమాచారం. కాగా, మూసీ సుందరీకరణ చేపట్టడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఇష్టం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఖర్గేను కలిసేందుకు వెళ్లే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిపై కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.. అది సాకారమయ్యేదన్నారు.. కిషన్‌రెడ్డిపై తనకు వ్యక్తిగతమైన కోపమేమీ లేదని, ఆయన తనకు మంచి మిత్రుడేనని, తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నందుకే ప్రశ్నిస్తున్నానని తెలిపారు.

# ఫార్మాపైనా ట్రంప్ కొరడా

## బ్రాండెడ్, పేటెంట్ ఔషధాలపై 100% టారిఫ్



- అక్టోబరు1 నుంచి అమలు: డొనాల్డ్ ట్రంప్
- తగ్గిన పలు ప్రముఖ ఫార్మా కంపెనీల షేర్ల విలువ
- ఈ సుంకాల పెంపు జనరిక్ ఔషధాలపైన కాదు
- భారతీయ కంపెనీలపై ప్రభావం తక్కువే
- ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ ప్రకటన

**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ (సింక్, దాని కింద ఉండే స్టోరేజీ క్యాబినెట్)లపై 50%, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై (కుషన్ ఉన్న సోఫాలు/కుర్చీల వంటివి) 30%, హెవీ ట్రక్కులపై 25% దిగుమతి సుంకాలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాల గురించి ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' పోస్టు ద్వారా వెల్లడించారు. "అక్టోబరు 1 నుంచి.. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మా ఉత్పత్తులపై 100శాతం సుంకం విధిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులన్నీ విదేశాల నుంచి అమెరికాను వరదలా ముంచెత్తుతున్నాయని.. ఇది చాలా అన్యాయమని.. అమెరికా జాతీయ భద్రతను కాపాడుకోవడం కోసం, ఇతర కారణాలరీత్యా, అమెరికా తయారీ రంగాన్ని రక్షించుకోవడానికే వాటిపై సుంకాలు విధిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు (నిర్మాణం మొదలుపెట్టినవి/ఇప్పటికే జరుగు తున్నవి) ఈ సుంకాలు వర్తించవని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ఫ్యాక్టరీలు నిర్మించిన కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా? లేదా అనే అంశంపై స్పష్టత లేదు. ట్రంప్ సుంకాల ప్రకటనతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ శుక్రవారం 2.5శాతం పతనమైంది. సన్ ఫార్మా షేరు ధర 4.87శాతం తగ్గి 52వారాల కనిష్ఠానికి (రూ. 1,548), గ్లాండ్ ఫార్మా షేరు 4.7% తగ్గి రూ. 1,880 కి.. బయోకాన్ షేర్ 3.68% తగ్గి రూ.342.85కు చేరాయి. లారస్‌ల్యాబ్స్, ఇప్కా ల్యాబ్స్, దివీస్, జైడస్ లైఫ్, అల్‌కెమ్ ల్యాబ్స్, సిప్లా, అజంతా ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టొరెంట్ ఫార్మా, అబ్బాట్ ఇండియా, గ్లెన్‌మార్క్ తదితర కంపెనీల షేర్లు 0.8%-3.2% పతనమయ్యాయి. ట్రంప్ విధించిన సుంకాలు బ్రాండెడ్, పేటెంటెడ్ ఔషధాలపైనే కాబట్టి జనరిక్ ఔషధాలకు మినహాయింపు ఉండటంతో ఈ సుంకాల ప్రభావం భారత కంపెనీలపై తక్షణమే పెద్దగా పడదని డాక్టర్‌రెడ్డీస్, సన్ ఫార్మా సహా దేశంలోని 23ప్రముఖ ఫార్మా కంపెనీల సమాహారమైన ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. భారత ఫార్మా ఉత్పత్తుల అమ్మకాలను ప్రోత్సహించే ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్స్‌ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) చైర్మన్ నమిత్ జోషీ ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మన కంపెనీల ఎగుమతుల్లో ఎక్కువ సాధారణ జనరిక్ ఔషధాలే కాబట్టి.. పెద్దపెద్ద భారతీయ కంపెనీలన్నీ ఇప్పటికే అమెరికాలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి కాబట్టి సుంకాల తక్షణ ప్రభావం అంతగా ఉండదన్నారు. భారత్ వీలైనంత త్వరగా అమెరికాతో, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ వ్యవస్థాపక సంచాలకుడు రాహుల్ అహ్లూవాలియా సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారతదేశ ఫార్మా ఉత్పత్తులకు అతిపెద్ద ఎగుమతి మార్కెట్.. అమెరికానే! ఫార్మెక్సిల్ లెక్కల ప్రకారం.. 2024-25ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు వివిధ దేశాలకు ఎగుమతి కాగా.. అందు లో అత్యధికంగా 31శాతం ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి. ఆ ఉత్పత్తుల విలువ 8.7బిలియన్ డాలర్లు (దాదాపు రూ.77,138కోట్లు). ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో 3.7బిలియన్ డాలర్ల (దాదాపు రూ.32,505 కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతయ్యాయి. అమెరికాలో వాడే జనరిక్ మందుల్లో 45%, బయోసిమిలర్ డ్రగ్స్‌లో (జనరిక్ అంటే అసలు మందుకు పూర్తిస్థాయి నకళ్లు. బయోసిమిలర్ అంటే.. అసలు మందుతో దాదాపు సమానమైన మిశ్రమాలుండే ఔషధాలు)15% ఔషధాలు భారత్ నుంచే సరఫరా అవుతాయి.

## నన్ను అరెస్టు చేస్తారా? చేసుకోండి!

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటా
- 280 ఎకరాల మెట్రో భూములపై రేవంత్ కన్ను
- అందుకే కక్ష గట్టి ఎల్‌అండ్‌టీని పంపించేస్తున్నారు:కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 26:** "నన్ను అరెస్టు చేస్తారని కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం తనను అరెస్టు చేస్తామంటే.. చేసుకోండి! నేను నిజాయితీకి కట్టుబడి ఉన్నా. అరెస్టులకు భయపడేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను అరెస్టు చేసినా.. ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటా. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ వెటాండుతుంటా" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మెట్రో నిర్వహణ కోసం ఎల్‌అండ్‌టీకి కేటాయించిన 280ఎకరాల భూములపై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సన్నిహితుల కన్ను పడిందని, అందుకే కక్ష గట్టి ఆ సంస్థను వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలపై మరో రూ.15వేల కోట్ల అప్పును రుద్దాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎసను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ ముందుకు రావడం వల్లే.. సీఎం ఆ సంస్థపై కక్ష గట్టారని విమర్శించారు. ఎల్‌అండ్‌టీకి అర్హత లేదని చెప్పి నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్‌ను తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాసరెడ్డి సంస్థకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. మెట్రోను హస్తగతం చేసుకోవాలన్న నిర్ణయంలో పారదర్శకత లేదని, కనీసం క్యాబినెట్‌లోనూ చర్చించలేదని మండిపడ్డారు. ఓకార్పొరేట్ సంస్థను రేవంత్‌రెడ్డి ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారో నాలుగైదు రోజుల్లో ఆధారాలతో సహా బయటపెడతానని వెల్లడించారు.

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు





**తొవ్వ, అంతర్జాలం సెప్టెంబర్ 26:**
న్యూఢల్లీ : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడిరది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రిబ్యునల్.. నెలకు రూ.3,000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది. గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది.

## చిన్న లాభం చూపి పెద్ద మొత్తాలు

# కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు..

**ఆన్‌లైన్ ఉద్యోగం పేరుతో మహిళలకు ఎర వేస్తున్న మోసగాళ్లు**



**తొవ్వ అమరావతి,సెప్టెంబర్ 26:**
ఆన్‌లైన్‌లో ఉద్యోగాల పేరుతో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇంటి వద్ద నుంచే డబ్బు సంపాదించవచ్చని చెప్పి అమాయకులను బోల్తా కొట్టిస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా విజయవాడలో జరిగిన ఘటన సైబర్ మోసగాళ్ల కొత్త పద్ధతిని బహిర్గతం చేసింది. విజయవాడ మాచవరానికి చెందిన 33 ఏళ్ల మహిళకు గత నెల 17న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాను 'ఎన్ఎస్ఈ చెట్టినాడ్ రెస్టారెంట్'లో హెచ్ఆర్ అసిస్టెంట్‌ను అని పరిచయం చేసుకున్నాడు. గూగుల్ మ్యాప్స్‌లో రెస్టారెంట్లకు రివ్యూలు రాస్తే ప్రతీ రివ్యూకి రూ.5 వేల నుంచి రూ.8,650 వరకు చెల్లిస్తామని చెప్పాడు. మొదట చిన్న చిన్న రివ్యూలకు డబ్బులు పంపి నమ్మకం కలిగించాడు. తరువాత కవితాసింగ్ అనే టెలిగ్రామ్ యూజర్‌తో ఆ మహిళను కలిపాడు. ఆమె పంపిన లింక్ క్లిక్ చేసి రివ్యూలు రాయడం ప్రారంభించగా, మొదట కొంత డబ్బు నిజంగానే జమ కావడంతో నమ్మకం పెరిగింది. ఆ తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే మరింత లాభం వస్తుందని చెప్పి పెట్టుబడులు పెట్టేలా ప్రలోభ పెట్టారు. వారి మాటలు నమ్మిన ఆమె క్రమంగా పెట్టుబడులు పెట్టింది. సైబర్ నేరగాళ్లు సూచించిన బ్యాంక్ ఖాతాలకు, యూపీఐ ఖాతాలకు విడతల వారీగా మొత్తం రూ.6.02 లక్షలు పంపింది. లాభాలు వస్తాయని ఆశించి పెట్టుబడి పెట్టినా చివరికి డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి నుంచి తీసుకున్న మొత్తం డబ్బు ఉత్తరాది రాష్ట్రాల్లోని బ్యాంకు ఖాతాలకు బదిలీ అయినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్ క్షత్రియ బ్యాంక్, భజరంగ్ ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, పశ్చిమ బెంగాల్‌లోని ఎస్‌బీఐ, మహారాష్ట్రలోని బంధన్ బ్యాంక్, హరియాణాలోని యూనియన్ బ్యాంక్, మహారాష్ట్రలోని ఫినో పేమెంట్స్ బ్యాంక్‌లకు ఈ డబ్బు వెళ్లినట్లు తేలింది. ప్రస్తుతం పోలీసులు ఈ బ్యాంకు ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు.ఇంటి వద్ద నుంచే సులభంగా డబ్బు సంపాదించవచ్చని చెప్పే ఆన్‌లైన్ జాబ్స్ చాలా వరకు మోసపూరితమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. చిన్న మొత్తంలో డబ్బు చెల్లించి నమ్మకం కల్పించి, తర్వాత పెద్ద మొత్తాలు వసూలు చేసే కొత్త తరహా మోసాలు పెరుగుతున్నాయి. పరిచయం లేని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దు. అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడి స్కీమ్స్ జాగ్రత్తగా పరిశీలించాలి. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఈ ఘటన సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరాన్ని మరోసారి తెలియజేస్తోంది. సులభంగా డబ్బు వస్తుందని ఆశపడితే పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

- **తిరుమల లడ్డూ కల్తీ కేసులో వైవీ సుబ్బారెడ్డి, చిన్నప్పన్నకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**
- **ఈ కేసును విచారణ జరిపిన సీజేఐ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం**



**తొవ్వ ,అమరావతి ,సెప్టెంబర్ 26:**
వైఎస్సార్సీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో ఈ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. తిరుమల లడ్డూ కల్తీ కేసులో వైవీ సుబ్బారెడ్డి, చిన్నప్పన్నకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కాగా గతంలో సీజేఐ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం చిన్నప్పన్నకు నోటీసులు జారీ చేసింది. దీంతో సిట్‌లో సుప్రీంకోర్టు చెప్పినవాళ్లను కాకుండా మరొకరిని తీసుకున్నారంటూ చిన్నప్పన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిట్‌లో లేని వ్యక్తి విచారణకు రావాలంటున్నారని హైకోర్టులో చిన్నప్పన్న పేర్కొన్నారు. ఈ ఏడాది జులై 10న హైకోర్టు సింగిల్ జడ్జి చిన్నప్పన్న పిటిషన్‌పై తీర్పు ఇచ్చింది. సీబీఐ ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ లో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అధికారి ఉండాలని హైకోర్టు గుర్తు చేసింది. కానీ, సీబీఐ డైరెక్టర్ ఆదేశాలతో జె వెంకటరావు అనే అధికారి, అధికారికంగాలో లేకపోయినా విచారణలో కీలకపాత్ర పోషించారని హైకోర్టు అభిప్రాయపడిరది. దీంతో సీబీఐ డైరెక్టర్ సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని హైకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీజేఐ బి.ఆర్. గవాయి, జస్టిస్ కె. వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును శుక్రవారం విచారించింది. సీబీఐ తరఫున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.మొత్తంగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలోనే ఉందని అని ఆయన వివరించారు. అధికారులు ఒకరిని విచారణకు నియమిస్తే అందులో తప్పేముంది? దర్యాప్తు పర్యవేక్షణ సీబీఐ డైరెక్టర్ చేతిలోనే ఉంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. చిన్నప్పన్న తరఫున వాదించిన న్యాయవాది మాత్రం "వెంకటరావు దర్యాప్తు అధికారి పాత్ర పోషిస్తూ, తన క్లయింట్‌ను ఒత్తిడి చేస్తున్నారని" తెలిపారు. దీనిపై సీజేఐ "ఏమైనా ఒత్తిడి, బెదిరింపులు వస్తే ఫిర్యాదు చేయండి" అని సూచించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధిస్తూ, చిన్నప్పన్నకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు దర్యాప్తు యథావిధిగా కొనసాగవచ్చని తేల్చింది. దీంతో సీబీఐకి తాత్కాలికంగా ఊరట లభించింది.

## ఉక్రెయిన్‌పై ట్రంప్ వైఖరి మారిందనుకోవడం లేదు



**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**
ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన దిశగా కృషి చేయడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇంకా కట్టుబడి వున్నారని తాము భావిస్తున్నామని క్రెమ్లిన్ గురువారం వ్యాఖ్యానించింది. ఈ వారం ప్రారంభంలో ఉక్రెయిన్‌కు అనుకూలంగా ట్రంప్ స్వరం మార్చిన నేపథ్యంలో క్రెమ్లిన్ ఈ వ్యాఖ్యలు చేసింది. రష్యా స్వాధీనం చేసుకున్న భూమిని కీవ్ తిరిగి హస్తగతం చేసుకోగలదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ మంగళవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశానంతరం వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తగిన చర్యలు తీసుకోనందుకు రష్యా వైఖరి పట్ల ట్రంప్ చాలా అసహనంగా వున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బుధవారం విలేకర్లతో వ్యాఖ్యానించారు. విశ్వాసంతో రష్యా చర్చలు జరపకపోతే అది వారి దేశానికే మంచిది కాదని అధ్యక్షుడు స్పష్టం చేశారని, అంతేకానీ ఇదేమీ వైఖరి మార్చినట్లు కాదని వాన్స్ చెప్పారు. వాన్స్ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా వైఖరి మారిందని భావిస్తున్నారా అని విలేకర్లు ప్రశ్నించగా, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ స్పందిస్తూ, అలా అనుకోవడం లేదని అన్నారు. ఉక్రెయిన్‌కు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే దిశగా కృషి చేయాలనే రాజకీయ సంకల్పంతోనే వాషింగ్టన్ ఇంకా వుందని తాము భావిస్తున్నామన్నారు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష

**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**



ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి అక్కడి కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2007 అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం గడాఫీ నేతృత్వంలోని లిబియా ప్రభుత్వం నుండి వచ్చిన నగదుతో సర్కోజీ అక్రమంగా నిధులు సమకూర్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. విచారణలో ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు నిర్ధారణైంది. ప్రచారానికి అక్రమంగా నిధులు సమకూర్చడం, అవినీతి సహా ఇతర ఆరోపణల నుండి సర్కోజీని పారిస్ క్రిమినల్ కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. వీటిలో కొన్నింటిని కొట్టివేయగా, ఒక కేసులో మాత్రం దోషిగా నిర్ధారిస్తూ శిక్ష ఖరారు చేసింది. దీనిపై సర్కోజీ అప్పీలు చేసుకున్నా.. జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. 2007-2012 వరకు సర్కోజీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఆయన 2017లో క్రియాశీల రాజకీయాల నుండి వైదొలిగారు. 2005లో సర్కోజీ అంతర్గత మంత్రిగా ఉన్నప్పుడు, అప్పటి లిబియా ప్రభుత్వానికి అంతర్జాతీయ వేదికపై మద్దతు ఇవ్వడానికి బదులుగా ప్రచారానికి నిధులు పొందేందుకు గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను సర్కోజీ తిరస్కరించారు. ఇవి రాజకీయ ప్రేరేపితమని అన్నారు.

## అమెరికాది దౌర్జన్యమే

**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**



కరేబియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న పడవలపై మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్నాయన్న కారణంతో అమెరికా వైమానిక దాడులు జరపడం దౌర్జన్యమేనని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో విమర్శించారు. అమెరికా దాడుల్లో కొలంబియన్లు చనిపోయారని విచారణలో తేలితే ఆ దేశ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. 'మీరు పడవలను ఆపి సిబ్బందిని అరెస్ట్ చేయొచ్చు. కానీ క్షిపణి దాడి ఎందుకు చేశారు?' అని బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికాను పెట్రో నిలదీశారు. మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్న పడవలను ఆపి, సిబ్బందిని అరెస్ట్ చేస్తే మరణాలేవీ సంభవించవని ఆయన చెప్పారు. సముద్రంలో జరుగుతున్న కొకైన్ రవాణాను అడ్డుకునేందుకు అమెరికా సంస్థలు, ఇతర ఏజెన్సీలతో కలిసి చాలా కాలంగా చర్యలు తీసుకుంటున్నామని పెట్రో గుర్తు చేశారు. ఈ చర్యల కారణంగా గతంలో ఎవరూ చనిపోలేదని, ఎవరినీ చంపాల్సిన అవసరమూ లేదని ఆయన తెలిపారు. తుపాకీని ఉపయోగించడం మినహా వేరే ఏ విధమైన ఆయుధాలను ప్రయోగించినా అది చట్ట ఉల్లంఘన కిందికే వస్తుందని అన్నారు. ట్రంప్ తమ ప్రజలను అవమానిస్తున్నారని ఆరోపించారు. తన విదేశీ విధానాల ద్వారా ట్రంప్ అమెరికాను ఏకాకిని చేస్తున్నారని ఎత్తిపొడిచారు. 'ట్రంప్ నన్ను ఇప్పటికే అవమానించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో నన్ను ఉగ్రవాదిగా సంబోధించారు' అని పెట్రో మండిపడ్డారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

**- మంత్రి నారా లోకేశ్**



**తొవ్వ అమరావతి,సెప్టెంబర్ 26:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని, నాలుగు రోజులుగా వైద్యం చేయించుకుంటున్నారని జనసేన పార్టీ ఇచ్చిన సందేశానికి, ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'మన డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఆయన త్వరగా తేరుకుని, మంచి ఆరోగ్యాన్ని పొందాలని, ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవతో మనకు స్ఫూర్తినిస్తూ ఉండాలని.. అంతేకాక చ%రీ%+%% సినిమా అద్భుతమైన విజయాన్ని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులతో జరుపుకోవాలని కోరుకుంటున్నా' అని నారా లోకేశ్ ఆకాంక్షించారు.ఇక, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి జ్వరం తీవ్రత తగ్గలేదని, దగ్గు ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిపడుతున్నారని జనసేన పార్టీ ఎక్స్ లో తెలిపింది. వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో వైద్య పరీక్షలు చేయించుకోనున్నారని వెల్లడిరచింది. ఇందుకోసం పవన్ కల్యాణ్ మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తారని తెలిపింది

# బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదు

**బాలకృష్ణపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మాజీ మంత్రి జోగి రమేశ్**

**చంద్రబాబుకు తొత్తుగా మారారని విమర్శ**

**భావప్రకటనా స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపణ**

**తొవ్వ ,అమరావతి ,సెప్టెంబర్ 26:**
బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదని, ఆయన నారా వారి వారసుడని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్ చేసిన విమర్శలపై వైసీపీ నేతలు ఘాటుగా స్పందించారు. గుంటూరు జిల్లా జైల్లో ఉన్న సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని పరామర్శించిన అనంతరం జోగి రమేశ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పవిత్ర దేవాలయం లాంటి అసెంబ్లీలోకి మ్యాన్షన్ హౌస్ తీసుకురావచ్చా?" అని ప్రశ్నించిన జోగి రమేశ్, బాలకృష్ణ తీరుపై మండిపడ్డారు. బాలకృష్ణ నిజంగా నందమూరి వారసుడ్కైతే, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడిగా ఉండాలని సవాల్ విసిరారు. చంద్రబాబు ఆ పార్టీకి అధ్యక్షుడు కాబట్టి బాలకృష్ణ ఎన్టీఆర్ వారసుడు కాదని, ఎప్పుడో చంద్రబాబుకు తొత్తుగా మారిపోయారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తోందని జోగి రమేశ్ ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై పోస్ట్ పెట్టినందుకే సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని అరెస్ట్ చేశారని, ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిని కూడా ఈ ప్రభుత్వం అమ్మేయాలని చూస్తోందని ఆరోపించారు. ఇదే సందర్భంగా వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలన్నీ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోం" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగి రమేశ్ తో పాటు గుంటూరు వైసీపీ నేత నూరి ఫాతిమా కూడా పాల్గొన్నారు.



# బాలకృష్ణ ఏమైనా పుడింగా..?

**అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం**

**బాలయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బొత్స సత్యనారాయణ**

**చిరంజీవిపై వ్యాఖ్యలను జనసేన ఎందుకు ఖండిరచడం లేదని ప్రశ్న**

**స్పీకర్, టీడీపీ మౌనంపైనా బొత్స ఆగ్రహం**

టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వైసీపీ సీనియర్ నేత, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపిన నేపథ్యంలో, బొత్స ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ ఏమైనా పుడిరగి అనుకుంటున్నారా? అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఏం చూసుకుని అంత అహంభావం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని, ఒక అగ్ర కథానాయకుడిని ఉద్దేశించి సభలో ఆ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని బొత్స ప్రశ్నించారు. మెగాస్టార్ చిరంజీవిని అన్ని మాటలు అంటుంటే జనసేన పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ఆయన నిలదీశారు. బాలకృష్ణ వ్యాఖ్యలను ఆయన సొంత పార్టీ అయిన టీడీపీ కూడా ఎందుకు ఖండిరచడం లేదని ఆయన ప్రశ్నించారు.



అసెంబ్లీలో బాలకృష్ణ ఆ మాటలు సాధారణంగానే అన్నారా లేక ఏద్కెనా ప్రత్యేక అజెండాతో ఆ వ్యాఖ్యలు చేశారా అనే అనుమానం కలుగుతోందని బొత్స అన్నారు. పెద్ద పెద్ద మాటలు చెప్పే శాసనసభ స్పీకర్, బాలకృష్ణ వ్యాఖ్యలను ఎందుకు ఖండిరచడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో తేలాలని బొత్స డిమాండ్ చేశారు.

# మండుతున్న మంచు భూమి

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ మీద నాలుగు కఠినమైన కేసులు పెట్టి ఏళ్ళపాటు జైల్లోకి నెడితే లద్దాఖ్ ప్రజా ఉద్యమం నశించిపోతుందని ఈ దేశపాలకులు నిజంగానే నమ్ముతున్నారా? ఆయన అడ్డదారిలో విదేశీ విరాళాలు పోగేస్తున్నాడన్న పేరిట సీబీఐ జరపబోతున్న విచారణతో లద్దాఖ్ ప్రజలు ఆయన పట్ల విశ్వాసాన్ని కోల్పోయి, వెంటనడ వడం మానేస్తారా? దేశప్రజలంతా కుట్రదారుగా, దేశద్రోహిగా చూస్తారా? లద్దాఖీలకు ఆయనేమిటో, ఏ విలువలకు, ఆశయాలకు కట్టుబడివున్నాడో తెలుసు. సృజనాత్మక విద్యావేత్త, ఇంజనీర్ కూడా అయిన వాంగ్‌చుక్ జీవితం ఆధారంగా నిర్మితమైన 'త్రీ ఇడియట్స్' చూసిన దేశప్రజలు కూడా ఈ రామన్‌మెగసెసే అవార్డు గ్రహీత తన మాతృభూమి పరిరక్షణ కోసం పడుతున్న ఆవేదనను గుర్తించకుండా, సహానుభూతిలేకుండా ఏమీ లేరు. వాంగ్‌చుక్ రెచ్చగొట్టడం వల్లే మొన్నటి హింస జరిగిందని కేంద్రం అంటోంది. జెన్ జీ తరహా ఉద్యమాలను ఉదహరిస్తూ ఈయన లద్దాఖ్ కుర్రకారుని రెచ్చగొట్టాడని పాలకులు తమకు అనువైన వాదనలు చేస్తున్నారు. కానీ, యువజనం ఇలా రెచ్చిపోయేవరకూ పరిస్థితిని తెచ్చింది ఎవరు? చిన్న రాయికూడా గాలిలోకి లేవకుండా, అత్యంత శాంతియుతంగా వందలాదిమందితో వాంగ్‌చుక్ మైనస్ పదిడిగ్రీల చలిలో పలుమార్లు నిరశనదీక్షలు చేశాడు. ఆయన దీక్షకు కూర్చోవడం ఇది ఐదోసారి. ప్రతీసారీ ప్రాణాలకు తెగించి, దీక్షకాలాన్ని పెంచుతూ ఢిల్లీ పెద్దల మనసు కరగాలని కోరుకున్నాడు. తమ గొంతు లద్దాఖ్ నుంచి సరిగా వినబడదేమోనని వందలాది కిలోమీటర్లు నడిచి, దేశరాజధానిలో దీర్ఘకాలం దీక్ష చేపట్టి పాలకుల పిలుపుకోసం ఎదురుచూశాడు. అయినా ఫలితం లేకపోయింది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యమాన్ని ఇంత తేలికగా తీసిపారేయడానికి వాంగ్‌చుక్ అనుసరిస్తున్న శాంతిమార్గం కారణమని లద్దాఖ్ కుర్రకారు భావించేవరకూ పరిస్థితి వచ్చింది. హింసకు ఎవరు కారకులైనా శిక్షించవలసిందే. కానీ, రగులుతున్న లద్దాఖ్ ప్రజలను హింసకు ప్రేరేపించదలిస్తే వాంగ్‌చుక్ ఆ పని ఎంతో సునాయాసంగా ఎప్పుడో చేయగలిగేవాడు. ఆయనను జైల్లోకి నెట్టడానికి ఆధారాలే అక్కరలేదు, పాలకుల దగ్గర సవాలక్ష మార్గాలు ఉంటాయి. న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వడానికి కూడా జంకుతున్న, జైళ్ళలో మగ్గుతున్న ప్రజాఉద్యమకారులలో ఈయన కూడా చేరిపోవచ్చు. కానీ, ఈ చర్యలు లద్దాఖ్ ప్రజలను తమకు మరింత దూరం చేస్తాయని తెలిసి కూడా పాలకులు అణచివేత మార్గాన్ని ఎంచుకోవడం విచిత్రం. చైనా, పాక్ సరిహద్దు, చొరబాట్లు, దేశభద్రతలతో ముడిపడివున్న కీలక ప్రాంతం కనుక, రాష్ట్ర హోదా ఇవ్వకూడదని కేంద్రం భావించడం సరైనదా కాదా అన్నది వేరే విషయం. ఐదేళ్ళక్రితం వరకూ అది రాష్ట్రమేననీ, ఆ హోదా ఢిల్లీ పాలకులకు ఎన్నడూ ఒక అడ్డంకి కాలేదన్న నిజాన్ని కూడా పక్కనబెడదాం. ఆరేళ్ళ క్రితం జమ్మూకశ్మీర్‌ను శిక్షించడంలో భాగంగా లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంగా మారినప్పుడు, మిగతా దేశ ప్రజల మాదిరిగా ఇక్కడివారు కూడా ఏవో అద్భుతాలు జరిగిపోతాయనుకున్నారు. రాష్ట్ర ప్రతిపత్తిని కాదంటున్నప్పటికీ, ఆరవషెడ్యూల్ రక్షణలు, ఉద్యోగాలను స్థానికులకు రిజర్వుచేస్తూ ఓ ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్, రెండు పార్లమెంటరీ సీట్లు ఇత్యాది డిమాండ్లను నెరవేర్చడం కేంద్రానికి కష్టం కాదు. ఆరో షెడ్యూల్‌లో చేర్చడం లద్దాఖ్ తెగల వారసత్వహక్కుల పరిరక్షణకు ఆవశ్యకమని షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ కూడా స్పష్టంచేసింది. అలా జరిగినపక్షంలో అస్మదీయులకు భూ సంతర్పణలు, వనరుల అప్పగింత సులభం కాదు కనుక కేంద్రం ఆ ఊసెత్తడం లేదు.

# పేదలంతా ఐక్యం కావాలి



**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**
న్యూఢల్లీ: వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని లోక్‌సభ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అమ్రారామ్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ పట్టణంలో గురువారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) 9వ రాష్ట్ర మహాసభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో అమ్రారామ్, బి. వెంకట్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రాల్లోని బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుచేస్తూ గ్రామీణ పేదల జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచి, గ్రామీణ కార్మికుల ను నిరుద్యోగం, వలసల బాట పట్టేలా చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి పేరుతో పేదల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకొని కార్పొరేట్లకు ఇస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలపై దాడులు, ప్రజాస్వా మ్యాన్ని బలహీనపరచే చర్యలు విపరీతంగా పెరిగాయన్నారు. బిజెపి చెబుతున్న గుజరాత్ మోడల్ అంటే కొద్దిమంది కార్పొరేట్ల కోసం పేదలను దోపిడీ చేసేదని చెప్పారు. ఎల్‌డిఎఫ్ నేతృత్వంలోని కేరళ మోడల్ రాజ్యాం గాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, ప్రజల కోసం విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ఆ తరహా విధానాల అమలు కోసం పేదలంతా పోరాడాలని పిలుపునిచ్చారు.

# జీఎస్టీ తగ్గింపు ఎలాంటి సంస్కరణ

దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? ఈ విషయాన్ని తెలుసుకునేందుకు నేను నెల నెలా రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ కోసం ఎదురుచూస్తుంటాను. స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం, ఉపాధి, వాణిజ్యం మొదలైన కీలక సూచికల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పనితీరును విశ్లేషించే 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' (దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి) వ్యాసాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతాను. ఆ వ్యాసం ఆరంభంలో ఒక హెచ్చరిక ఉంటుంది. అది నన్ను తప్పక ఉల్లాసపరుస్తుంది. సెప్టెంబర్ బులెటిన్‌లోని ఆ హెచ్చరిక ఇలా ఉన్నది: 'ఈ వ్యాస రచనలో డాక్టర్ పూనమ్ గుప్తా (డిప్యూటీ గవర్నర్) సమకూర్చిన మార్గదర్శకత్వం, నిశితంగా చదివి మార్పులు, చేర్పులకు చేసిన సూచనలను కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరిస్తున్నాము... ఈ వ్యాసంలో వ్యక్తమైన అభిప్రాయాలు రచయితలవే గానీ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయాలు కావు'. ఈ మాటలు నాకు గొప్ప వినోదం. ఎందుకంటే గవర్నర్ ఆమోదం, అనుమతి లేకుండా ఒక్క మాట కూడా ఆర్బీఐ నుంచి వెల్లడవదు. డిప్యూటీ గవర్నర్ అకడమిక్ పరిశోధనా పత్రం లేదా ప్రసంగం సైతం ముందుగా గవర్నర్ ఆమోదం పొంది తీరుతుంది. ఏవైనా ఆయన అనుమతితో మాత్రమే జరుగుతాయి. ఆ హెచ్చరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ఆ వ్యాసాన్ని దేశంలో చాలా మంది, ముఖ్యంగా అర్థశాస్త్ర బోధన, పరిశోధనలలో ఉన్నవారు చదువుతుంటారు. దాని నుంచి విస్తారంగా ఉటంకింపులు చేస్తారు. ఆ వ్యాసంలో పదే పదే ప్రస్తావితమయ్యే పదం ఒకటి ఉన్నది: 'అనిశ్చితి'. అవును, అనిశ్చితే, ఒకచోట కాదు, ఎల్లెడలా. ద్రవ్యోల్బణం, ధరలు, ఉద్యోగిత, వేతనభత్యాలు, పెట్టుబడులు, ఆదాయాలు, పన్నులు, విదేశీ వాణిజ్యం మొదలైన విషయాలలో ఎంతో అనిశ్చితి. ప్రభుత్వమూ, రిజర్వ్ బ్యాంక్ కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాయి, మరెన్నో చర్యలు చేపట్టాయి. అయినా అనిశ్చితే! ఈ అనిశ్చితి ఆర్థికేతర రంగాలకూ వ్యాపించింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్, ఓటర్ జాబితాలు, ఎన్నికల, చట్టాలు, వాటిని అమలుపరిచే విధి విధానాలు, విదేశాంగ విధానం, ఇరుగుపొరుగు దేశాల పట్ల అనుసరించాల్సిన విధానం మొదలైన విభిన్న విషయాలలో కూడా అనిశ్చితి ఎక్కువగానే ఉన్నది. వాస్తవంగా అనిశ్చితి అనేది ఆర్థికంగా, ఇతరత్రా దేశ ప్రస్తుత స్థితిగతులను నిర్వచిస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులకు కారణమేమిటి? రిజర్వ్ బ్యాంక్ చెప్పే మాట ఒక్కటే: 'ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకొంటోంది'. ఇక్కట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం మాదిరిగానే రిజర్వ్ బ్యాంక్ కూడా ఏదో ఒక అంశాన్ని ఆసరాగా తీసుకోవడం పరిపాటి. ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వానికి తట్టిన తరుణోపాయం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు. ఈ రేట్ల తగ్గింపు జీఎస్టీ సంస్కరణల్లో ఒక మైలు రాయి అని రిజర్వ్ బ్యాంక్ అభివర్ణించింది. అవునా? జీఎస్టీని అధిక స్థాయిలో బహు విధంగా నిర్ణయించడమే అసలు పాపం. మరి ఆ అధిక, అనేక రేట్లను తగ్గించడంలో 'సంస్కరణ' ఏముంది? అయినా అదెలా సంస్కరణాత్మక చర్య అవుతుంది? జీఎస్టీ చట్టాల రూపకల్పన సక్రమంగా లేదు. జీఎస్టీ వ్యవస్థ నిర్మాణం తప్పుడు రీతుల్లో ఉన్నది. దాని నియమ నిబంధనలు తప్పు. పన్ను రేట్లు శుద్ధ తప్పు. బహు విధంగా, అందునా అత్యధికంగా ఉన్న పన్ను రేట్లను తగ్గించడమనేది పథ నిర్దేశక సంస్కరణ ఎలా అవుతుంది? అయితే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు 2,00,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా వేస్తున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,57,00,000 కోట్లు నామమాత్ర స్థూల దేశీయోత్పత్తికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 0.56 శాతం (ఇది జాతీయ రుణం– జీడీపీ నిష్పత్తిని కచ్చితంగా సూచిస్తుంది. ఈ నిష్పత్తిని దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అప్పులను తిరిగి చెల్లించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. జాతీయ రుణం–జీడీపీ నిష్పత్తి అధికంగా ఉంటే ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లవచ్చు) మన దేశంలో కిరాణా విపణి వార్షిక విలువ రూ. 82,00,000 కోట్లు అని అంచనా. దీనికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 2.4 శాతంగా ఉన్నది. అదనపు కిరాణా వ్యయం వినియోగాన్ని పెంపొందిస్తుంది. అయితే దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ పెరుగుదల ప్రభావాన్ని అత్యుక్తులతో చెప్పడం సబబేనా? జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు ఆదా అయ్యే రూ.2,00,000 కోట్లు పూర్తిగా వినియోగంలోకి వెళ్లుతుందా? వెళ్లదు.

# ఇజ్రాయిల్ మిలిటరీ దాడులు



**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**
గాజాపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 40 మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. వీరిలో పలువురు చిన్నారులు కూడా ఉన్నారు. ఇప్పటి వరకు క్షిపణిదాడులతో గాజాను అస్తవ్యస్తం చేసిన ఇజ్రాయిల్.. ఆ నగరంపై మిలిటరీ దాడులకు కూడా ఉపక్రమించిన విషయం విదితమే. అటు వైమానిక, ఇటు మిలిటరీ దాడులతో గాజాను తన గుప్పెట్లోకి తెచ్చుకొనే ప్రయత్నాన్ని ఇజ్రాయిల్ చేస్తున్నది. తాజాగా మధ్య, దక్షిణ గాజాపై ఇజ్రాయిల్ జరిపిన మిలిటరీ దాడుల్లో 43 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ అంతర్జాతీయ సమాజం నుంచి చాలా ఒత్తిడి వస్తోంది. అయినప్పటికీ గాజాపై ఇజ్రాయిల్ తన దాడులను మాత్రం ఆపటం లేదు. దీంతో పదుల సంఖ్యలో అమాయకపు పాలస్తీనియన్లు మృతి చెందుతున్నారు. గాజాలో మారణహోమం సృష్టిస్తోన్న ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై యూఎస్ కేంద్రంగా పని చేసే కౌన్సిల్ ఆన్ అమెరికన్–ఇస్లామిక్ రిలేషన్స్ (సీఏఐఆర్) ఆగ్రహం వ్యక్తం చేసింది. యూఎన్ జనరల్ అసెంబ్లీలో పాల్గొనటానికి నెతన్యాహు న్యూయార్క్‌కు వచ్చే అవకాశం ఉండటంతో ఆయనపై ట్రావెల్ బ్యాన్ విధించాలని కోరింది. కాగా నెతన్యాహుపై ట్రావెల్ బ్యాన్ విధించిన తొలి ఈయూ దేశంగా స్లొవేనియా నిలిచింది. ఇంర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ) అరెస్ట్ వారెంట్‌ను పేర్కొంటూ నెతన్యాహుపై ఈ నిషేధాన్ని విధించింది. స్లొవేనియా తీసుకున్న నిర్ణయాన్ని సీఏఐఆర్ సమర్థించింది. అమెరికాతో పాటు ఇతర దేశలు కూడా ఇదే నిర్ణయాన్ని తీసుకోవాలని కోరింది.

# అమెరికా, ఇజ్రాయిల్‌లకు చేదు వార్త

**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**
ఇజ్రాయిల్, అమెరికా దేశాలకు ఇది నిజంగా చేదు వార్తే. రష్యా నుంచి ఇరాన్‌కు మిగ్–29 యుద్ధ విమానాలు చేరుకున్నాయి. దీంతో టెహ్రాన్ వైమానిక బలం ఇనుమడిరచింది. రష్యా నుంచి వచ్చిన మికోయన్ మిగ్–29 ఫైటర్ జెట్‌లో రెండు ఇంజిన్లు ఉంటాయి. ఇది గగనతలంలోనే శత్రువుల యుద్ధ విమానాలను కూల్చివేయగలదు. ఈ విమానం ఇజ్రాయిల్‌కు పెనుముప్పుగా పరిణమిస్తుందని భౌగోళిక రాజకీయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ యుద్ధ విమానాన్ని ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో డిజైన్ చేశారు. ఇటీవల ఇరాన్‌పై ఇజ్రాయిల్ దళాలు కయ్యానికి కాలు దువ్విన విషయం తెలిసిందే. ఇరాన్‌లోని అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ బాంబు దాడులు జరిపింది. ఇప్పుడు ఇరాన్ చేతికి మిగ్–29 యుద్ధ విమానాలు అందడం ఇజ్రాయిల్‌కు మింగుడు పడని విషయమే. రష్యా నుంచి వచ్చిన యుద్ధ విమానాలను షిరాజ్‌లో మోహరించామని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిటీ సభ్యుడు అబోల్ఫజ్ జొహారేవంద్ తెలిపారు. ఇరాన్ ఇటీవల ఐసీబీఎం (ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్) ఖొర్రంషహర్–5ను తొలిసారిగా విజయవంతంగా పరీక్షించింది. అమెరికాలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం ఈ క్షిపణి సొంతం. ఇరాన్ తయారు చేసిన అత్యాధునిక క్షిపణుల్లో ఇది ఒకటి. పైగా రష్యా నుంచి ఎస్–



400, చైనా నుంచి హెచ్‌క్యూ–9 గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ పొందబోతోంది. ఇవి ఇరాన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలో ఇప్పటికే ఎస్–300, బావర్–373, ఖుర్దాద్, సయాద్, ఎస్–200 వంటివి ఉన్నాయి. ఇవన్నీ ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆందోళన కలిగించేవే.

# బ్రాండెడ్ ఔషధాల దిగుమతిపై 100 శాతం సుంకం




**తొవ్వ , అంతర్జాలం సెప్టెంబర్ 26:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఫార్మా రంగానికి భారీ షాక్ ఇచ్చేలా సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతిపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. అయితే, అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు ఈ సుంకాల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఈ నిర్ణయం భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’ వేదికగా ఈ ప్రకటన చేశారు. “అమెరికాలో ఫార్మాస్యూటికల్ తయారీ ప్లాంట్‌ను నిర్మించని ఏ కంపెనీ దిగుమతి చేసుకున్నా, 2025 అక్టోబర్ 1 నుంచి 100 శాతం సుంకం విధిస్తాం. ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించినా లేదా నిర్మాణంలో ఉన్నా ఈ సుంకాలు వర్తించవు” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దేశీయ తయారీని ప్రోత్సహించడం, ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడంతో పాటు జాతీయ భద్రత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. ఔషధాలతో పాటు కిచెన్ కేబినెట్లు, ఫర్నిచర్, భారీ ట్రక్కుల వంటి ఇతర వస్తువులపైనా ఆయన దిగుమతి సుంకాలను పెంచారు. ఈ నిర్ణయం భారత్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే భారత ఫార్మా ఉత్పత్తులకు అమెరికానే అతిపెద్ద ఎగుమతి మార్కెట్. ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన మొత్తం 27.9 బిలియన్ డాలర్ల ఫార్మా ఎగుమతుల్లో సుమారు 31 శాతం, అంటే 8.7 బిలియన్ డాలర్ల కోట్ల విలువైన ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి.

# రామ్‌లీలా ఉత్సవాలపై స్టే తొలగింపు



**తొవ్వ, అంతర్జాలం సెప్టెంబర్ 26:**
న్యూఢల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ఒక పాఠశాల మైదానంలో వందేళ్ల నాటి రామ్‌లీలా ఉత్సవాలను నిర్వహించకుండా అలహాబాద్ హైకోర్టు విధించిన స్టేను సుప్రీంకోర్టు గురువారం ఎత్తివేసింది. విద్యార్థులు తమ ఆట స్థలాన్ని కోల్పోకుండా భవిష్యత్‌లో ఈ వేడుకలు నిర్వహించడానికి ఒక ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తద్వారా అటు ఉత్సవాల నిర్వాహకుల, ఇటు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినకుండా మధ్యేమార్గంగా ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని ఫిరోజాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ విద్యాలయంలో జరుగుతున్న రామ్‌లీలా ఉత్సవాలపై హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకంగా నిర్వాహకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించింది. పాఠశాల మైదానంలో దాదాపు వంద సంవత్సరాలుగా ఈ రామ్‌లీలా వేడుకలు జరుగుతున్నాయని, యాజమాన్యం ఈ ఉత్సవాలకు అభ్యంతరం చెప్పదని, పిల్లలు కూడా పాల్గొంటారని నిర్వాహకులు తమ వాదనలు వినిపించారు. దీనికి హైకోర్టులో పిల్ వేసిన పిటిషనర్ తన వాదనలు వినిపిస్తూ పాఠశాల ఆట స్థలాల్లో మతపరమైన ఉత్సవాలు నిర్వహించడానికి అనుమతించకూడదని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ‘ఈ కార్యక్రమాన్ని వందేళ్లుగా ఒకే స్థలంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. ఇంతకాలం జిల్లా అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు. ఈ నెల 14న వేడుకలు ప్రారంభమైన తరువాతే కోర్టును ఎందుకు ఆశ్రయించారు? అని ప్రశ్నించింది. హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను రద్దు చేస్తూ పాఠశాల మైదానంలో వేడుకలను కొనసాగించడానికి సుప్రీంకోర్టు అనుమతించింది.

# యువత అమెరికా కలలు కల్లలేనా?




దుర్మార్గమైన 50 శాతం టారిఫ్ వడ్డన తర్వాత ట్రంప్ అన్నయ్య తన భారతీయ సోదరులకు మరో దుర్మార్గపు వడ్డన సిద్ధం చేశారు. హెచ్‌వన్–బి వీసా ఫీజు పెంచి ఇప్పటికే అతలాకుతలమైపోతున్న భారత ప్రజానీకానికి మరో గిఫ్ట్ ప్యాకెట్ ఇచ్చారు. హెచ్‌వన్–బి వీసా మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాకు బయట ఉంటే తక్షణమే అమెరికా గడ్డమీద అడుగుపెట్టం డోయ్ అని ఢంకా కొట్టారు. ఇదే అనువైన సమయమని అమెరికాకు భారత్ నుండి ఫ్లైట్ చార్జీలు 50 వేల నుండి లక్షలకు పెంచేశారు. ఈ చర్యలతో కుదేల్కైపోతున్న ఐటీ రంగం మన కళ్ల ముందు కనిపిస్తోంది. హెచ్‌వన్–బి వీసా ఉద్యోగులు ఇక నుండి తమ వీసా కోసం మూడు వేలు, అయిదు వేల డాలర్లు చెల్లించే కథకు ఫుల్ స్టాప్. నేడు అమెరికా కలలను సాకారం చేసుకోవాలనుకుంటే 85 లక్షల రూపాయలు సంవత్సరానికి వీసా కోసం మాత్రమే ఖర్చు పెట్టాల్సిన గడ్డు పరిస్థితి వచ్చింది. అంటే 1900 శాతం ఛార్జ్ పెరిగింది. సెప్టెంబర్ 20న అమెరికా కాలమానం ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త వీసాల కోసం ఇక నుండి 85 లక్షల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. హెచ్‌వన్–బి వీసాను 1990లో అమెరికా అమలు చేసింది. టెంపరరీగా తమ దేశంలోని కొన్ని రంగాల్లో పనివారు అవసరం అని భావించి ఈ వీసాను ప్రమోట్ చేసింది. 2023లో 23 శాతం ఇండియన్ ఇంజినీర్లు అమెరికాలో ఈ వీసా ద్వారా పనిచేశారు. అది 2025లో 65 శాతానికి చేరుకుంది. ఇప్పుడు ఈ ఫీజు పెంచడంతో అమెరికాలో ఈ వీసాలను ఉపయోగించుకున్న కొన్ని కంపెనీలు నేడు ఇరకాటంలో పడ్డాయి. హిందుస్థాన్ టైమ్స్ ప్రకారం, 2024లో మూడు లక్షల 99వేల 395 మందికి హెచ్‌వన్–బి వీసా మంజూరు కాగా, అందులో భారతదేశం శాతం 71గా ఉంది. చైనా శాతం 11.7గా ఉంది. 2022లో భారత దేశం శాతం 81గా ఉంది. అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు మంజూరైన నాలుగు లక్షల వీసాలలో 72 శాతం వీసాలు ఇండియన్స్ కోసమే కంపెనీలు వాడుకున్నాయి. ఈ లెక్కన చూస్తే, అత్యంత ప్రభావం భారతదేశం మీద మాత్రమే పడబోతుందని స్పష్టమవుతుంది. ప్రపంచీకరణ తర్వాత 1990ల నుండి వచ్చిన ఐటీ బూమ్ భారతదేశ కంపెనీలకు, భారతదేశ యువతరానికి ప్రాణవాయువును అందించింది. ఇంజనీరింగ్ డిగ్రీలు చేసి అమెరికా వెళ్లి లక్షలు గడిరచి తమ కలల్ని సాకారం చేసుకోవాలనుకున్న ఒక తరం ఆ రోజుల్లో సిద్ధమయింది. తమ కుటుంబ సభ్యులు యూఎస్‌లో ఉన్నారని చెప్పుకుంటూ గర్వంగా ఫీల్ అయ్యే ఒక అసహజమైన సాంస్కృతిక వాతావరణం ఏర్పడిరది. దానికి తోడు అమెరికా అల్లుడు అంటూ వివాహాల మార్కెట్ రేట్లు కూడా అలానే పెరిగాయి. ఇంజనీరింగ్ కాలేజీలు అమెరికా ఆశలు అమ్ముకొని పుట్టగొడుగుల్లా వ్యాపించి లక్షలు వసూలు చేసేసి డిమాండ్ కంటే సప్లైని పెంచేసి లాభాల సంచుల్ని నింపుకున్నాయి. అమెరికాలో భారతీయ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు వీసా ఖర్చులను కంపెనీలే భరిస్తాయి. అయితే అది అప్పుడున్న పరిస్థితి. ప్రస్తుతం సంవత్సరానికి 85 లక్షలు చెల్లించడానికి దాదాపు 70 శాతం ఉద్యో గులకు అలాంటి జీతాలు లేవు. మరి కంపెనీలు ఇంత అధిక శాతాన్ని వీసా కోసం ఆ దేశాలకు ఎందుకు అందిస్తాయి? అన్నది ఒక ప్రశ్న. కాబట్టి ఈ రిస్కు ఏ కంపెనీలు కూడా ఇకముందు తీసుకునే పరిస్థితిలో ఉండవు. అవి ఐటీ స్టాప్ మీద విడిచి పెట్టేస్తాయి. వారు కూడా అంతంత ఫీజులను చెల్లించే స్థితిలో ఉండకపోవడం ద్వారా కొత్తవారు అమెరికా కలల్ని కలలుగానే ఉంచేసుకుంటారు. అంతర్జాతీయ పెట్టుబడికి ఒక నేల కావాలి. అత్యంత చవగ్గా దొరికే శ్రామికులు కావాలి. వారు శారీరక శ్రామికుల్కైనా, మేధా శ్రామికుల్కైనా సూత్రం ఒక్కటే. అందుకే ప్రపంచీకరణ అంటూ వారి ప్రయోజనాలకు పనికొచ్చే విధంగా వ్యవస్థను అటూ ఇటూ సర్దు కున్నారు. చవగ్గా దొరికే శ్రామికుల్ని గతంలో తేయాకు పంటల్లో బ్రిటీష్ వారు ఉపయోగించిన విధంగానే, అమెరికాలో ఐటీ పరి శ్రమలో కూడా ఉపయోగించుకున్నారు. ప్రయోజనం పొందింది రెండు వైపులా కార్పొరేట్ వర్గాలే.. మరలా ఇదే ఐటీ శ్రామికులు దేశానికి ముప్పు అని కొత్త ప్రవ చనాలు వల్లిస్తున్నారు. ఐటీ శ్రామికులు అమెరికా లాంటి దేశాలకు పయనించడం ద్వారా ఆ దేశాలకు బాగా పనికొచ్చింది. ప్రయోజనం పొందింది ఆ దేశాల కార్పొరేట్ వర్గమే. మరలా అవుట్ సోర్సింగ్ అంటూ అవే సర్వీసులు మరింత తక్కువ జీతాలకు భారతీయ శ్రామికులతో పని చేయించి ప్రయోజనం పొందింది మరలా కార్పొరేట్ వర్గమే. ఇదే శ్రామికులు సరైన ఉత్పత్తిని అందించడం లేదని పన్నెండు, పద్నాలుగు గంటలు పని చేయమని సెల విచ్చింది అవే కార్పొరేట్లు. అంతకంటే ఉన్నతమైన మరో మార్గం లేక అందులోనే అడ్జస్ట్ అయిపోయిన ఒక వర్గం ఇది. దేశాల మార్కెట్లు ఓపెన్ చేయాలనీ, గోద్రెజ్ తాళాలు కూడా బద్దలు కొట్టేసి ఓపెన్ చేయాలనీ దాన్నే ప్రపంచీకరణ అంటారనీ, ప్రపంచీకరణలో ప్రతి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ 1990 నుండి మనకు నేర్పారు. మనం కూడా ఉత్తమ విద్యార్థుల్లాగా దాన్నే కంఠస్థం చేశాం. మరి ఇప్పుడు చూస్తే కథ, స్క్రీన్ ప్లే మరోలా మారిపోయింది



నోట్ :భారతదేశం అనేక వనరులు అవకాశాలకు కాణాచి అంతేకాకూండా ప్రపంచం అంత భారత్ వైపు చూస్తుంది ఇక్కడికి విదేశీ ప్రతినిధులు కంపెనీలు పెట్టడానికి వస్తుంటే ఈ దేశం బ్యాంక్ ద్వారా రుణాలు తీసుకొని చదువుకోసం విదేశాలకు వెళ్లి ఆ దేశం పౌరసత్వం కోసం అర్రులు చాచే యువతకు ఇది కనువిప్పుకావాలి ,ఇప్పటికైనా ఈ దేశములో ప్రభుత్వ రాయితీలతో నూతన కంపెనీలు ఏర్పాటు చేయాలనీ విన్నపం

**తిరుక్కోవల్లూరు సుధీర్ కుమార్**
**సీనియర్ జర్నలిస్ట్**
**మహబూబాబాద్ జిల్లా**



# సన్యాసిని పాత్రలో కనిపిస్తా!

‘అశోకవనంలో అర్జున కల్యాణం’ చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది రితికా నాయక్. ఆమె కథానాయికగా నటించిన తాజా చిత్రం ‘మిరాయ్’. తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రూపొందించిన ఈ చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం రితికా నాయక్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను హిమాలయాల్లో ఉండే సన్యాసిని పాత్రలో కనిపిస్తానని, భిన్న పార్శ్వాల్లో తన క్యారెక్టర్ సాగుతుందని చెప్పింది. హీరో తేజ సజ్జా అంకితభావం కలిగిన నటుడని, జగపతిబాబు, శ్రియ వంటి సీనియర్స్ కలిసి నటించడం వల్ల ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నానని తెలిపింది.‘ఈ సినిమా 80శాతం లైవ్ లోకేషన్స్‌లో షూటింగ్ జరుపుకుంది. కొన్ని ప్రదేశాలకు వెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించేది. కథలో ప్రాధాన్యత ఉన్న అన్ని రకాల పాత్రలు చేయాలన్నది నా అభిమతం. అలాగే నాకు సూపర్‌హీరో మూవీస్ అంటే చాలా ఇష్టం. యాక్షన్, రొమాన్స్ నా ఫేవరేట్ జోనర్స్. కథానాయికల్లో నేను సాయిపల్లవి అభిమానిని. నటనలో తనే నాకు స్ఫూర్తి. ‘ఫిదా’ సినిమా చూసి నిజంగా ఫిదా అయిపోయా. ప్రస్తుతం వరుణ్‌తేజ్‌తో ఓ సినిమా చేస్తున్నా. ఇంకా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయి’ అని రితికా నాయక్ చెప్పింది.

## రెండు వేలకు మించి
# ఖర్చుపెట్టను...!

అరంగ్రేటం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది ‘సీతారామం’ ఫేమ్ మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం హిందీ,



తెలుగు భాషల్లో ఈ భామ భారీ చిత్రాల్లో నటిస్తున్నది. అల్లు అర్జున్-అట్లీ కాంబో చిత్రంలో ఈ సొగసరి ఓ కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. వరుస భారీ సినిమాలతో ఆర్థికంగా కోరుకున్న స్థాయికి చేరుకున్నప్పటికీ..ఖర్చు విషయంలో మాత్రం పొదుపు పాటిస్తుందట ఈ అమ్మడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూ సందర్భంగా డబ్బుపై నియంత్రణ ఉండాలంటూ మృణాల్ చెప్పిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ‘నాకు ఖరీదైన దుస్తులు కొనడం అస్సలు ఇష్టం ఉండదు. వాటి కోసం ఎంతో ఖర్చుపెడతాం. ఏదో ఒక సందర్భంలో ధరించడం తప్ప అవి ఎక్కువ సమయం బీరువాల్లోనే ఉండిపోతాయి. అందుకే దుస్తుల విషయంలో రెండుమూడు వేలకంటే ఎక్కువగా ఖర్చు చేయను. ఫిల్మ్ ఈవెంట్స్‌కు మాత్రం కాస్త ఖరీదైన డిజైనర్ క్లాత్స్ ధరిస్తాను. అయితే వాటిని అద్దెకు తెచ్చుకుంటాను. అంత డబ్బులు పెట్టి ఎప్పుడూ బట్టలు కొనను’ అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

## హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీకి
# బాలీవుడ్ బంపర్ ఆఫర్..
### రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.



## అదే సక్సెస్ అనుకున్నా.. టార్గెట్ పెట్టుకున్నా.. కానీ

దాదాపు మూడేళ్లగా మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నారు సమంత చికిత్స తీసుకుంటూనే ఇటు సినిమాలు, అటు ప్రొడక్షన్ హౌస్ పనులు చూసుకుంటోంది. అయితే మయోసైటిస్‌తో పోరాటం తనకెన్నో విషయాలు నేర్పిందని చెబుతున్నారామె. ఒకప్పటితో కంపేర్ చేస్తే ఇప్పుడు ఎన్నో విషయాల్లో తనలో మార్పు వచ్చిందన్నారు సామ్. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మయోసైటిస్ వల్ల జీవితంలో దేనికి ఇంపార్టెన్ ఇవ్వాలో అర్థమైంది. దానితో చేసిన ఆ పోరాటం నన్ను ఎంతగానో మార్చేసింది. గతంలో విజయం అంటే గ్యాప్ లేకుండా సినిమాలు చేయడం అనుకునేదాన్ని. ఏడాదిలో నేను నటించిన ఐదు సినిమాలు విడుదలైన సందర్భాలున్నాయి. అదే సక్సెస్ అని నమ్మి మురిసిపోయేదాన్ని. వరుసగా సినిమాలు చేయాలి, పెద్ద బ్లాక్‌బస్టర్స్‌లో నటించాలి. టాప్ 10 నటీనటుల లిస్ట్‌లో ఉండాలి అని భావించేదాన్ని. బుర్రలో ఎప్పుడూ అదే ఆలోచన. కానీ ఇప్పుడు నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. వివరం తెలిసింది. రెండేళ్లుగా నా సినిమాలు విడుదల కాలేదు, టాప్ 10 లిస్ట్‌లోనూ లేను. అలాగే నా దగ్గర రూ.1000 కోట్ల సినిమాలు అంతకన్నా లేవు. అయినా నేను ఇప్పుడు ఉన్నంతలో సంతోషంగానే ఉన్నా’ అని అన్నారు. ‘ఖుషి’ చిత్రం తర్వాత సమంత మరో చిత్రానికి సైన్ చేయలేదు. తన సొంత బ్యానర్‌లో ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌లో వచ్చిన ‘శుభం’ చిత్రంలో గెస్ట్ రోల్ చేశారు. ప్రస్తుతం తన సొంత బ్యానర్‌లోనే ‘మా ఇంటి బంగారం’ చిత్రం మాత్రమే తన చేతిలో ఉంది. ఆ సినిమా షూటింగ్ అప్‌డేట్ ఏమీ లేదు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

## పోరాటయోధురాలి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే నాయిని



శాయంపేట: తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ గారు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్నారు.స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మగారి పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ,మేయర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,కుమార్ యాదవ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు,ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా

## ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ..........

నర్సంపేట, సెప్టెంబర్ 26, తొవ్వ, న్యూస్:



నర్సంపేట 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మౌనిక-రాంబాబు,కొలువుల వెంకటేశ్వర్లు-పద్మ, ఆరేపల్లి వైదూర్యం-బాబు, బోళ్ల సుమలత-అశోక్, చెన్నారపు నీరజ-మహేందర్,తవటం వెన్నెల-నిశాంత్ ,ఆరపెల్లి అంజలి-పృద్వి, కోళ్ల పద్మ- సంపత్, గద్దె శ్రీనివాస్బికోటేశ్వరి, హనుమకొండ సంజీవ-మరియా, లక్క శ్రీకాంత్బిమౌనిక, మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా -బిక్షపతి గొడిశాల లత- కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్బిత్రివేణి, రాళ్లబండి సరోజ,దేవండ్ల అంజమ్మ- అశోక్, వంగాల కరుణ- గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతబిరమేష్, ఆవుల విజయ,లక్క శ్రీలత- రాజు, రణం రజితబిశ్రీనివాస,గ్రీష్మ-మహేష్, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్ర-సుదర్శన్, కందిమల్ల గౌతమిబివినయ్, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజితబిప్రభాకర్, అన్నబోయిన రాజు-సంధ్య, కప్పు సుమలతబిసమ్మయ్య, దేగల ప్రియాంక,దుసారి కర్ణాకర్, విక్కీ,వినయ్, కట్ల కిషోర్, ఇప్ప గణేష్, అభిరామ్, కటకం లక్ష్మీనారాయణ, దేవండ్ల మధు,పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

# చాకలి ఐలమ్మ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక.

## -ఐలమ్మ స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ఆరు హామిలపై ప్రశ్నించాలి.

-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.



బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 26.

నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలపై ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా గంధంపల్లి గ్రామపంచాయతీలో ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ కృషి సాగిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,ఏనుగుల ఐలయ్య,ఇర్ప మమత,బానోత్ లక్ష్మణ్,సింగారం శ్రీను,జర్పుల శ్రీను,వంకుడోత్ జగన్,దాసరి రాము,ఇస్లావత్ వీరన్న,దేవోజీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై హర్షం.

## -కాంగ్రెస్ నాయకులు గుంజ వీరస్వామి.



బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 26

రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు,జగ్గుతండ మాజీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై తీవ్ర ఉత్కంఠత నెలకొని ఉన్న సంగతి తెలిసిందే.రాష్ట్రంలో సర్పంచ్,ఎంపీటీసీల పదవీ కాలం పూర్తి అయ్యి దగ్గర దగ్గర రెండు సంవత్సరాలు కావొస్తుంది.దీనిపై హైకోర్టు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలంటూ సెప్టెంబర్ చివరి వరకు గడువు ఇస్తూ గతంలో కోర్టు ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసే సమయం దగ్గర పడినా..స్థానిక ఎన్నికలపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.ఇదిలా ఉంటే తాజాగా సీఎం రేవంత్ స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు.

# గ్రూప్ 1 పరీక్షలో 605 ర్యాంక్ సాధించి ఎంపిడిఓగా ఎన్నికైన నూతనపాటి కళ్యాణ్.



బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 26.:

జీవితంలో కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని రుజువు చేసిన ఓ పల్లెటూరి యువకుడు నూతనపాటి కళ్యాణ్ కష్టపడి చదివి టిజీపిఎస్సి నిర్వహించిన గ్రూప్-1,2,3,4 పరీక్షల్లో ఏకంగా నాలుగు ఉద్యోగాలలో అర్హత సాధించి శభాష్ అనిపించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.వివరాల్లోనికి వెళితే..మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గంధంపల్లి గ్రామానికి చెందిన నూతనపాటి శ్రీనివాసరావు సునీత దంపతుల కుమారుడు నూతనపాటి కళ్యాణ్,ఇటీవల టిజీపిఎస్సి నిర్వహించిన గ్రూప్-%×% పరీక్షలో 605 ర్యాంక్ సాధించి ఎంపిడిఓ గా అర్హతసాధించారు.అంతేకాకుండ గ్రూప్ -2 పరీక్షలో 194వ ర్యాంక్ తో (ఏఎస్ఓ ) అసిస్టెంట్ స్టాటికల్చర్ ఆఫీసర్ గా,గ్రూప్- 3 పరీక్షలో 384వ ర్యాంక్ సాధించి రెవిన్యూ జునియర్ అసిస్టెంటుగా అర్హత సాధించి,తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ చరిత్రలోనే అన్ని ఫార్మట్లలో ఒకేసారి అర్హత సాధించి రికార్డు సృష్టించాడు.దీనితో కళ్యాణ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.కళ్యాణ్ సాధించిన విజయాల పట్ల గ్రామస్తులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# పందిపంపుల ఫీడర్ ను ప్రారంభించిన విద్యుత్ శాఖ ఎస్ఇ విజయేందర్ రెడ్డి.



బయ్యారం,తోవ్వ, సెప్టెంబర్ 26.

మండలంలో 33/11 కెవి కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి అల్లిగూడెం ఫీడర్ ఓవర్ లోడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న వేళ విద్యుత్ శాఖ నూతన 11 కెవి ఫీడర్ ను పందిపంపుల గ్రామంలో 25 లక్షల వ్యయంతో ఫీడర్ ను ఏర్పాటు చేశారు.ఈ ఫీడర్ ను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఎస్ఇ విజయేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనూతన ఫీడర్ వల్ల 11 కెవి అల్లిగూడెం ఫీడర్ లోడు తగ్గడంతో పాటు ఓల్టేజ్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో 11 కెవి అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం,రెడ్యా తండా ,జగత్రావుపేట,బీరోనిమడవ,కస్తూరి నగరం ,పంది పంపుల, బోటి తండా ,భీమ్లా తండా గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం ఫీడర్ నీ విభజించడం వలన 11 కెవి అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం,రెడ్యా తండా ,జగత్రావుపేట,కస్తూరి నగర్ గ్రామాలు ఉన్నాయని అన్నారు.నూతన 11 కెవి పంది పంపుల ఫీడర్ తో భీమ్లా తండా తండా,పంది పంపుల,బోటి తండా, బీరోనీ మడవ గ్రామాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఇ విజయ్, ఏడిఈ రమేష్,లోకనాథ్ రెడ్డి,ఏఇ సుమన్, ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 26:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటలో కళాశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో గ్రాండ్ పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం జూనియర్ కళాశాలలో ఒకేసారి నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ సీ జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటిదగ్గర ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రవర్తన మీద, చదువు మీద జాగ్రత్తగా ఉండేలా కొన్ని సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పైన చదువు పైన కొన్ని విషయాలను అధ్యాపకులకు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి విద్యార్థులు ఏ విధంగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలో చర్చించారు. కళాశాలలో బతుకమ్మ సంబరాలను అధ్యాపకులు విద్యార్థులు చాలా ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో చాలా ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు ప్రసూనాదేవి, పున్నారావు, మాలె వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహారావు, అశోక్, శ్రీకాంత్, అశోక్ రెడ్డి, ఉపేందర్ రావు, జానయ్య, వెంకటేశ్వరరావు,శ్రవణ్, పరశురాములు, నిర్మల, రాజేశ్వరి, కవిత, ఉమారాణి,కరుణ, నాగమణి, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి:వీరస్వామి

యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :సెప్టెంబర్ 26




భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల సమితి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ లో నివాళులర్పించిన సిపిఐ వలిగొండ మండల సమితి ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో జన్మించింది, చిన్న వయసులోనే బాల్యవివాహం చిట్యాల నరసయ్యతో జరిగినది. నాడు జరుగుతున్న దొరల అరాచకాల కు వ్యతిరేకంగా పంట భూములను రక్షించుకోవడానికి తిరుగుబాటు చేసిన మొట్టమొదటి మహిళ చాకలి ఐలమ్మ గారు అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు నడిచి మహిళలను చైతన్యపరచిన గొప్ప పోరాట యోధురాలు అని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా యూనివర్సిటీకి తన పేరు పెట్టడం హర్షనీయం వ్యక్తం చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పోలేపాక యాదయ్య, పట్టణ కార్యదర్శి సల్వాది రవీందర్, బొడిగే సుదర్శన్,సుద్దాల సాయికుమార్, పారుపల్లి నరసింహ, మాద సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ మేన్స్ వేర్ ప్రారంభం

### ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్



తొవ్వ, సెప్టెంబర్ 26, మునుగోడు :

మునుగోడు నియోజకవర్గం లోని కొత్తగా శివ మెన్స్ వేర్ ప్రారంభించారు.ఈ మెన్స్ వేర్ ను ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్,మునుగోటి శివ,ఆయన అమ్మగారు మంగమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు.కొత్తగా ప్రారంభమైన షాపులో ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ మునుగోడు పట్టణంలోని యువకులకు,సన్నిహితులకు కొత్త దుస్తులను ఇప్పించారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ అశోక్,శంకర్,బండమీది కిరణ్ కుమార్,గంజి సునీల్,జంపాల సాయి కిరణ్,ఆడెపు పరశు రాం,వనం స్వామి,నరేష్,తానేష్,ఎండి నవీద్,వంశీ, నవీన్,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆటో డ్రైవర్ పై సీరియస్



తొవ్వ,ఆగస్టు 26,సంస్థాన్ నారాయణపూర్ :

మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆటో డ్రైవర్ పై సీరియస్ అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ నుండి చౌటుప్పల్ ప్రాంతానికి ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించుకున్న ఓ ఆటో డ్రైవర్ ను తీవ్రంగా హెచ్చరించారు. తంగడిపల్లి శివారు వద్ద చిన్నపిల్లలు, మహిళ లతో, ఇలా ప్రమాదకరంగా ప్రయాణించడంపై, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగితే నష్టపరిహారం తప్పదని హెచ్చరిస్తూ, మరోసారి ఇలా చేస్తే సహించేది లేదని డ్రైవర్ కు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రయాణికులకు కూడా పరిమితి పాటించాలని సూచించారు.

## మేము వలసవాదులం కాదు మూలవాసులం

### లంబాడీల ఆత్మ గౌరవ సభను జయప్రదం చెయ్యాలి



తొవ్వ, గార్ల సెప్టెంబర్ 26బీ

లంబాడీలమైన మేము స్వాతంత్ర్యం రాకముందే బ్రిటిష్ నైజాం కాలం నుండి ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నామని కొన్ని లంబాడి కుల వ్యతిరేక శక్తులు స్వార్ధ రాజకీయాల కోసం వ్యక్తిగత స్వార్ధం కోసం అన్నదమ్ములుగా కలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని జెఏసి నాయకురాలు హరి ప్రియ అన్నారు.లంబాడీల ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని గార్ల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన జేఏసీ నాయకురాలు హరిప్రియ మాట్లాడుతూ మండలంలో ఉన్న లంబాడ సోదరులు, సోదరీమణులు పార్టీలకు అతీతంగా ఈ సభకు రావాలని ప్రతి తండాల నుండి ప్రతి గ్రామాల నుండి లంబాడ బిడ్డలు అధిక సంఖ్యలో చలో మానుకోట లంబాడీల ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి లంబాడ బిడ్డకు కోరడమైనది. ఎస్టి రిజర్వేషన్లు అడ్డదారిలో వచ్చామని మనము వలసవాదులు అని మనకు సమాజంలో హేళనగా కించపడుతూ మాట్లాడడమే కాకుండా మనపై సుప్రీంకోర్టులో కేసు కూడా వేశారని, వలసవాదుల మా లేక మూలవాసులమా అనేది తేల్చి చెప్పాల్సిందిగా ప్రతి లంబాడా బిడ్డకు మన యొక్క చరిత్రను చాటి చెప్పేలా ఈ సమాజాన్ని సమాధానం చెప్పేటట్టుగా ఈ లంబాడ మేధావులు, లంబాడా విద్యావంతులు, మన లంబాడా ప్రతి ఒక్క బిడ్డ సమాధానాన్ని చెప్పేటట్టుగా ఉండాలని, మన జాతికి హేళనగా చూస్తున్న ఈ సమాజానికి దీటైన సమాధానం ఇవ్వాలని, చలో మానుకోట ఈనెల 28వ తేదీన రావాలని జేఏసీ పిలుపునిచ్చిందని ఆమె అన్నారు.

## బలవర్ధకమైన ఆహారంతోటి క్షయ వ్యాధి దూరం,

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ,

### క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ పరార్,

### రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ బానోతు నెహ్రూ నాయక్,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 26,**




క్షయ వ్యాధి ఉన్నవారు బలవర్ధకమైన ఆహారం నిత్యం తీసుకుంటే క్షయ వ్యాధి దూరం అవుతుందని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ బానోతు నెహ్రూ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 52 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ తో కలిసి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి ఉన్నవారు భయపడకుండా నిత్యం క్రమం తప్పకుండా కూరగాయలతో పాటు ఆకుకూరలు గుడ్డు పాలు లాంటి ప్రోటీన్ గల భోజనం తీసుకుంటే క్షయ వ్యాధి పరారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ విజయ. డాక్టర్ విరాజిత. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్. రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి, ట్రెజర్ వెంకట్ రెడ్డి. హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్. స్టాఫ్ నర్స్ అనురాధ. ఏఎన్ఎం నసీమా బేగం. సభ్యులు వెంకన్న. కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి, హెల్త్ ఆఫీసర్ గౌస్, అనిల్, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశ. లు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి.



బయ్యారం,తోవ్వ, సెప్టెంబర్ 26.

విజయదశమి పండగ సందర్భంగా బయ్యారం మండలం కొత్తపేట - గంధంపల్లి గ్రామంలో స్థానిక సమ్మక్క-సారలమ్మ దేవస్థానంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు.దేవస్థాన సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని,దుర్గామాత ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని అందరు ఆయురారోగ్యంగా భోగభాగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్ దేవస్థానం పూజారి సురేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్







తొవ్వ, సెప్టెంబర్ 26, మునుగోడు :

పి ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ శుక్రవారం నాడు మునుగోడు నియోజకవర్గం లోని చొల్లేడు,కొండాపురం,గ్రామాలలో యువకులు,భక్తులు నెలకొల్పిన దుర్గా అమ్మవారుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం అమ్మవార్లకు తన వంతుగా చెందాని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 3 వ,మూడవ తారీకున గట్టుప్పల్ మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను తెలంగాణ రాష్ట్రమంతా చూసేలా అంగరంగ వైభోగంగా నిర్వహించబోతున్నామని భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు,ఇరగదిండ్ల అశోక్,కిరణ్,శంకర్, విజయ్,సునీల్,సైదులు,అనిల్,శివ,అభి, సాయి,రవితేజ,స్వామి,తదితరులు,ప్రజలు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**తొవ్వ, సెప్టెంబర్ 26. సంస్థాన్ నారాయణపూర్ : సంస్థాన్**

నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ,ఇటీవల దురదృష్టవశాత్తు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ వారి కుటుంబ సభ్యులు తండ్రి మీనయ్య,మృతుని భార్య శైలజ,లను శుక్రవారం నాడు పరామర్శించి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తులో ఆమె యొక్క ఉన్నత చదువులకు సహాయం చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

# ఇద్దరు ప్రాపర్టీ దొంగల అరెస్టు రిమాండ్ కు తరలింపు మూడు రోజుల్లో కేసును చేదించిన పోలీసులు ,

## ఐదు తులాల బంగారం 1,40,000 నగదు స్వాధీనం


## సీఐ గణేష్, ఎస్సై సురేష్ లను అభినందించిన డీఎస్పీ కృష్ణ కిషోర్

## అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి

తొవ్వ, నర్సింహులపేట, సెప్టెంబర్. 26



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ గత నెల 27వ తేదీన గుగులోతు రామారావు తండ్రి బీలియా గ్రామం నర్సింహాపురం బంజర తన ఇంట్లో దాచిన రూ. 2,33000/- వేల రూపాయలు గుర్తుతెలియని వారు



దొంగిలించినారని దానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. తేదీ 02-09-2025 రోజున రామన్నగూడెం గ్రామానికి చెందిన గుడిశాల రమేష్ తండ్రి వెంకటయ్య అను అతను తన ఇంట్లో ఒక బంగారు నల్లపూసల గొలుసు మూడు తులాలు, ఒక జత బంగారు చెవి కమ్మలు, రెండు బంగారు రింగులు మరియు రూ.5000/- రూపాయలు నగదు గుర్తుతెలియని వ్యక్తులు ఎవరూ లేని సమయంలో దొంగిలించినారని ఫిర్యాదు చేయడం జరిగింది. నరసింహులపేట మండలం కొమ్ములవంచ విద్యుత్ సబ్ స్టేషన్ లో తేది. 23-09-2025 రోజున రాత్రి 11-00 గంటల సమయంలో విధి నిర్వహణలో వున్న ఆపరేటర్ ను నర్సింహాపురం (బంజర) గ్రామ పంచాయితీ శివారు పత్ని తండాకు చెందిన గూగులోత్ సాగర్ కారులో వచ్చి సబ్ స్టేషన్ లోకి అక్రమంగా ప్రవేశించి తన ఇంటికి కరెంటు లైన్ ఎందుకు కట్ చేసినారని తనకు కరెంటు లేకపోతే మిగతా మండలం మొత్తం కూడా కరెంటు ఉండకూడదని సబ్ స్టేషన్ బందు చేయమని హల్చల్ చేసి విధులకు ఆటంకం కల్పించారని విధ్యుత్ శాఖ ఏ ఈ రమావత్ పాండు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపై కేసు నమోదు చేసిన నర్సింహులపేట సబ్ ఇన్స్ పెక్టర్ సురేష్ వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా గుగులో సాగర్ మరియు గొడిశాల దేవేందర్ రామన్నగూడెం గ్రామం ఇరువురు కారులో అంబేద్కర్ సెంటర్ నుండి వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఇద్దరు నిధితులు తాము చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. అంతేకాక గొడిశాల రమేష్ తో గల పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని గతంలో అతన్ని చంపాలనే ఉద్దేశ్యంతో అతని వ్యవసాయ భూమి వద్ద కరెంటు మోటరుకు కరెంటు షాక్ పెట్టినట్టు కూడా ఒప్పుకోవడం జరిగిందని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ తెలిపారు. నిందితులు గూగులోత్ సాగర్ గొడిశాల దేవేందర్ ల నుండి ఒక బంగారు నల్లపూసల గొలుసు 30 గ్రాములు, ఒక జత బంగారు చెవి కమ్మలు 10 గ్రాములు రెండు బంగారపు రింగులు 10 గ్రాములు ఇట్టి మొత్తం ప్రాపర్టీ విలువ ఐదు లక్షల రూపాయలు నెట్ కాష్ 1,40,000 రికవరీ చేయడం జరిగింది. మూడు మొబైల్ ఫోన్లు ఒక స్విఫ్ట్ కారు %ు+ 09 జ% 8589, పెట్రోల్ తో గల ఒక బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసులో నిందితులను పట్టుకోవడంతోపాటు ప్రతిభ కనబరిచిన తొర్రూర్ సిఐ గణేష్, నరసింహులపేట ఎస్సై సురేష్ లను డిఎస్పి అభినందించడం జరిగింది. రివార్డుల నిమిత్తం పై అధికారులకు నివేదిక పంపుతామని అన్నారు. ప్రజలు గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట సిఐ గణేష్, ఎస్సై సురేష్, హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుళ్లు రవికుమార్, లక్ష్మణ్, తిరుమలేష్, రమేష్, చంద్రయ్య టి.రమేష్, మమత, ఉష, జోగేందర్ సింగ్, అజిత్, ప్రవీణ్, కుమార్, నయీమ్ పాషా తదితరులు ఉన్నారు.

# ఆ సార్ కి కోపమొస్తే.... 50 కి.మీ.అవతలకు బదిలీ...

## విషజ్వరాలతో ఆఫీస్ కి రాకుంటే ఇంత ఘోరమైన శిక్ష...

## కక్షపూరితంగా బదిలీ చేసిన అధికారి తీరుపై కన్నీటి పర్యంతం...

**తొవ్వ, సెప్టెంబరు 26:**

ఆ జిల్లాలో బాస్ నుంచి మొదలుకొని ఉద్యోగుల తీరే సపరేటు కలెక్టర్ వున్నా మాకేంటి లే అనే తీరుతోనే ఉద్యోగ్గుల నడవడిక ఉంటుంద్హి ఈ కోవలోకి చెందిన జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేసన్ ఆ సూపరిండెండెంట్ విధానం కనిపిస్తుంది కింది ,ఉద్యోగులను పని ఒత్తిడి తో హింసించడంలో ఆయనతీరే సపరేటు అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి గతంలో అయన టార్చర్ భరించలేక ఇద్దరు మహిళలు ఉద్యోగం మానేశారంటే ఏ విధంగా హింసిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తానే అంటే తందాన : అనే ఆ సూపరిండెండెంట్,తన అనుచరుని మాట వినకుంటే ఆ చిరు ఉద్యోగులకు తెల్లారే సరికి మెమో లేదా తెల్ల కాగితం పై సంతకాలు పెట్టించుకుని మరీ బలవంతంగా కొంతమంది వద్దా ముడుపులు తీసుకుని మెమో కు సమాధానాలతో సరిపెట్టుకున్న సంఘటనలు కోకోల్లలు. జరుగుతున్నాయని సమాచారం వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఓ సెక్షన్ సూపరిండెండెంట్ గత ఎలక్షన్ సమయంలో మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చిన అనంతరం ఎన్నికల విభాగంలో పనిచేసినా అనంతరం ఆ సెక్షన్ లో కంటే పై స్థాయి ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ అన్ని కార్యాలయాలకు నేనే జిల్లా అధికారిని అన్నట్టుగా భావించుకొని ప్రతి కార్యాలయంలోనూ తన పెత్తనం చెలాయించుకోవాలని చిన్నా చిరు ఉద్యోగులను సైతం బెదిరిస్తూ తన చెప్పు చేతల్లో ఉండే విధంగా గత సంవత్సర పై కాలం నుండి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూన్నారంటూ పేరు చెప్పుకొలేని ఉద్యోగులు ఆవేదన చెందతున్నారు అదే కార్యాలయంలో గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఓ మహిళా ఉద్యోగిని రాత్రి 11:00 వరకు ఉద్యోగం చేయించడంతో తన భర్త కు అనుమానపడి ఇంట్లో గొడవలు జరిగాయి ఇక ఇంట్లో బాధ ఆఫీస్ లో బాధ భరించలేక ఉద్యోగం మానేసింది.అదే తరహాలో తన గుప్పిట్లో ఉన్న ఓ సెక్షన్ లో మహిళా ఉద్యోగిని సైతం ఇదే తరాల వేధించడంతో మానసికంగా కృంగి ఉద్యోగం మానేసిన సంఘటన, మొన్నటికి మొన్న గత 15 రోజుల క్రితం ఇదే కార్యాలయ సూపరిండెంట్ తన అనుచరుడు ఓ సాధారణ పౌరుడు అర్జీ సమర్పించి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న తన యొక్క దరఖాస్తును సంబంధిత శాఖకు పంపించడంతో తిరిగి సమాధానం వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆ సెక్షన్ లో అడగగా తానే స్వయంగా ఆ ఫైన్ ఏ సెక్షన్ లో ఉంది మీరే తెలుసుకొని మాకు తిరిగి ఆ కాపీని పంపమని అడగగా ఆ కార్యాలయానికి వెళ్లి సంబంధిత ఉన్నతాధికారిని అడగగా తాను మరలా విచారణకు వేరే కార్యాలయానికి పంపించినారని తెలపడంతో ఆ కాపీని తీసుకొని సంబంధిత సూపరిండెండెంట్ అనుచర అధికారికి ఆ యొక్క దరఖాస్తును పంపించగా ఆ కార్యాలయంలో ఉండబడినటువంటి ఉద్యోగులను అందరినీ తన కార్యాలయ ఛాంబర్ పిలుచుకొని ఒక్కొక్కరిని నిలదీసి మీరే ఇచ్చారా మీరే ఇచ్చారా అని నిలదీసి మరి అందరి ముందు తలదించుకునేలా అవమాన పరిచి తెల్లవారే సరికి మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 50 కిలోమీటర్ల పై మండలంలోకి బదిలీ చేసిన సంఘటన.తో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏమిచేయలేక బదిలీ ఉత్తర్వులు తీసుకొని ఉసూరుమంటూ వెళ్లడం విశేషం .

# శుక్రవారం లక్ష్మీ దేవి రూపంలో దర్శన మిచ్చిన దుర్గా దేవి

## మహిళలకు ప్రత్యేకంగా కుంకుమ పూజ జరిపించిన అర్చకులు పద్మయా చారి

తొవ్వ, నర్సింహులపేట, సెప్టెంబర్. 26

మండలకేంద్రంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో గ్రామంలోని పాత ఎస్ బీ ఐ బ్యాంకు వీధిలో లిటిల్ అండ్ యంగ్ డైనమిక్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగానే శుక్రవారం అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు దాసరోజు పద్మయా చారి మహిళలకు ప్రత్యేకంగా శు క్రవారం సాయంత్రం కుంకుమ పూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో భవాని మాల ధరించిన భక్తులతోపాటు ఇతర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న భక్తులకు ఎల్ వై డి యూత్ సభ్యులు దాసరోజు నవీన్ కుమార్, రేఖ విజయ్, అనిల్, యసారపు సాయి, గిరి చరణ్, అరవిందస్వామి, తరుణ్ తదితరులు ఉన్నారు.

# ముంబైలోని రాజగృహ, చైత్య భూమిని దర్శించుకున్న కెవిపిఎస్ నాయకులు...

తొవ్వ,నర్సింహులపేట, సెప్టెంబర్. 26




మహారాష్ట్ర ముంబైలోని దాదర్ చౌ పట్టీలో ఉన్న సామాజిక ఆత్మగౌర సిద్ధాంతాలకు న్యాయ చిహ్నంగా గుర్తింపు కలిగిన పవిత్ర స్థలం అనీ కెవిపిఎస్ నాయకులు మందుల యాకుబ్ అన్నారు. శుక్రవారం ముంబైలోని బాబాసాహెబ్ అంబేద్కర్ నివాసం ఉన్న ఇల్లు అయినటువంటి రాజగృహ సందర్శించారు. అంబేద్కర్ గారు భారతదేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగాన్ని ఈ ఇంటి ఆవరణలోనే ఉండి పూర్తిగా తన మేధోమథనం తోటి అధ్యయనం చేసి సువర్ణ అక్షరాలతో లిఖించడం జరిగిందని అన్నారు. అనంతరం పవిత్ర కార్యస్థలంగా భావించే చైత్య భూమిలోని అంబేద్కర్ గారి సమాధిని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో మరణించగా అంత్యక్రియలు డిసెంబర్ 7న చైత్య భూమిలో జరిగాయన ఇట్టి ప్రదేశాలను నర్సింహులపేట మండల కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ నకిరేకంటి స్వామి సందర్శించారు.

# లంబాడీల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

## సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్

తొవ్వ, నర్సింహులపేట, సెప్టెంబర్ 26

మానుకోట జిల్లా కేంద్రంలో ఈనెల 28 న మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడి బిడ్డలు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి తండా ప్రతి జిల్లా రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు మేధావులు మహిళలు రైతులు కార్మికులు అందరూ విధిగా జాతి కోసం జరిగే పోరాటంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ కోరారు.శుక్రవారం నరసింహులపేట మండల కేంద్రంలో మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాలోత్ సురేష్ నాయక్,నరేష్ నాయక్,నాయకులు శంకర్ నాయక్ , భూక్యా రవి నాయక్,యాకుబ్ నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో నల్ల సుమన్ మృతి, పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 26

రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల సుమన్ గత నాలుగు రోజుల క్రితం భువనగిరిలో బండి పై నుండి కింద పడడంతో తలకు గాయం కాగా చిన్న మెదడులో ఇంటర్నల్ బ్లిడింగ్ అవడంతో కోమాలోకి వెళ్లారు. గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మరణించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఏమెల్యే వేముల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, ఉప సర్పంచ్ గర్దాసు సురేష్,మందడి గోపాల్ రెడ్డి,నల్ల శివయ్య, శివగళ్ల ముత్యాలు, గండు సత్యనారాయణ,చిన్నపాక ప్రభాకర్,నల్ల రమేష్, గర్దాసు రాఘవులు మంటి మల్లేశం,నల్ల ఎల్లేష్,బంగారిగళ్ల ధనుష్,శివగళ్ల జ్ఞానేశ్వర్, పబ్బు మచ్చేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో పనిచేసే డ్రైవర్లు నిత్యం తమ వాహనాల కండీషన్ ను తనిఖీ చేసుకుంటూ ఉండాలి

## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇట్టి వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు.అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు.క్రమశిక్షణతో,నిబద్ధతతో పని చేసే



వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ మోటారు వాహనాల అధికారి సుధాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.